BHAVAVEENA, Spl. Issue
Vol.19, Issue-8, August 2022
ISSN No.; 2456-4702 - RNI No.APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# విషయ సూచిక

1. చరిత్రకెక్కని స్వాతంత్ర్య సమరయోధుడు "అల్లూరి సత్యనారాయణ రాజు" – ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ 1

2. మాకొద్దీ తెల్లదొరతనం గేయం – జాతీయోద్యమంపై ప్రభావం – డా. ఇ. వాసు 4

3. కరుణశ్రీ జాతీయోద్యమ కవిత్వం – డా. గుమ్మనూరు ఉషారాణి 7

4. జాతీయోద్యమ జయపతాక – రాయప్రోలు కవిత– డా. కరణం శ్రీనివాసులురెడ్డి 10

5. భారత జాతీయోద్యమ సాధనలో తొలి తెలుగు సాహితీ కిరణం –
చిలకమర్తి లక్ష్మీ నరసింహం, డా. పి. జయచంద్రుడు, 13

6. జంధ్యాల పాపయ్య శాస్త్రి "దేశభక్తి" – డా. కె. ఈశ్వరబాబు 16

7. జాతీయోద్యమంలో తెలుగు వారి పాత్ర – డా. ఎన్. భీమన్న 19

8. ఆంధ్రా సాహిత్యంలో దేశభక్తి కవిత్వము – డా. వి. కృష్ణవేణి 21

9. నేనూ నా దేశం – విప్లవ పార్టీ గదర్ ఆవిర్భావం – డా. మన్యం నరసింహులు 24

10. స్వాతంత్ర్యోద్యమం తెలుగు కవులు – డా. పి. కుమారి నీరజ 27

11. ఆంధ్రుల జాతీయోద్యమ కవిత్వం – డా. డి. యువశ్రీ 31

12. రథచక్రాలు నవలలో చిత్రితమైన జాతీయోద్యమం – ఒక విశ్లేషణ – డా. ఎం. రాఘవరెడ్డి 34

13. ధీశాలి, దేశబాంధవి – దువ్వూరి సుబ్బమ్మ – జి. మాధవీలత 38

14. దేశభక్తుడు, జాత్యాభిమాని జాషువా– ఐ. సజని 41

15. జాతీయోద్యమ కవిత్వం – విహంగవీక్షణం – డా. యు. రమ్యజ్యోతి 44

16. జాతీయోద్యమ సాహిత్యం – కవులు – డా. దార్లపూడి శివరామకృష్ణ 47

17. జాతీయోద్యమంలో తెలుగు కవి – డా. బి. శ్రీనివాసులు నాయక్ 49

18. జాతీయోద్యమ స్ఫూర్తి కావ్యాలు – కవుల పాత్ర – కవాడపు లలిత 51

19. పుట్టపర్తి రచనల్లో జాతీయోద్యమ స్ఫూర్తి – డా. హరీష్ కుమార్ శ్రీధర 54

20. జాతీయోద్యమంలో తెలుగు కవుల కవిత్వం – ఒక అవలోకనం – ఎం. రాధాకుమారి 57

21. స్వాతంత్ర్య పోరాటంలో తెలుగు కవుల పాత్ర – ఒక సమీక్ష – డా. డి. సునీతాదేవి 60

22. భారతదేశ స్వాతంత్ర్యోద్యమ సాహిత్యంలో కృష్ణశాస్త్రి కవిత్వం – ఆర్. విజయకుమారి 63

23. జాతీయోద్యమంలో తెలుగు కవిత్వం పాత్ర – పి. కేశవులు 66

24. స్వాతంత్ర్య ఉద్యమములో తెలుగు ప్రాభవపు ప్రభావము – డా. పి. రేవతి రెడ్డి, డా. సి. యన్. లత 69

25. జాతీయ ఉద్యమంలో తెలుగు కవిత్వం పాత్ర – డా. సీతా విజయులు రెడ్డి ,
డా. పి. వెంకటేశన్, డా. జి. గంగయ్య 72

BHAVAVEENA, Spl. Issue
Vol.19, Issue-8, August 2022
ISSN No.; 2456-4702 - RNI No.APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# జాతీయ ఉద్యమంలో తెలుగు కవిత్వం పాత్ర

**డా.సీతా విజయులు రెడ్డి,** ప్రిన్సిపల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కార్వేటినగరం
**డా.పి.వెంకటేశన్,** తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కార్వేటినగరం
**డా.జి.గంగయ్య,** కామర్స్ అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు

**ఉపోద్ఘాతము:** సృష్టి, స్థితి, లయ, విస్తీర్ణ, ఆకర్షణలనే పంచ శక్తుల ప్రబంధమే ప్రపంచం. జగత్తు, విశ్వం అనేవి ప్రపంచమునకు పర్యాయపదాలుగా వాడబడుతున్నవి. జనించి గతించినట్లు విశ్వసించబడుటవలన విశ్వం అని పిలవబడుతున్నది. ఈ సౌర కుటుంబంలోని గణితమేధావుల లెక్కల ప్రకారము దీని వయస్సు 432 కోట్ల సంవత్సరాలు. బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం ప్రకారం సృష్టికి ముందు ప్రళయం తరువాత లేని ఈ ప్రపంచం అంతటా నిండి ఉన్న నిజదైవంలో ఇప్పుడు కూడా లేనిదే! కలకు ముందు కల తరువాత లేని కల ప్రపంచం కలగంటున్నప్పుడు మాత్రమే నిజంగా కనిపిస్తుంది కదా! ఇదీ అంతే!!.

ఇలా పారామార్థికంగా లేనిదే అయినప్పటికీ, వ్యవహార యోగ్యత కలిగి ఉన్నందున ఈ ప్రపంచంలో ధర్మ సంరక్షణకు కొంతమంది ఋషులు, కవులు అవతరించి వారి కవిత్వంతో ప్రజలను జాగృతం చేసి, సమాజ సేవలో తరించడం ఎన్నో యుగాలుగా అన్ని జగాలలోను తరతరాల సాంప్రదాయం. కలలాంటి ఈ సృష్టి క్రమంలో అనంతమైన ఆకాశంలో చలించిన వాయువు సుడులు తిరుగుతూ అగ్ని ఏర్పడినట్లు తెలుస్తున్నది. అగ్ని జ్ఞానానికి ప్రతీక. అగ్ని నుండి నీళ్ళు, నీటి నుండి భూమి ఇలా పంచభూతాల చలనమే ప్రపంచం. ఈ ప్రపంచ వాతావరణంలో సృష్టించబడిన మట్టి, రాయి, లోహముల వంటి పదార్థాలతో చెట్లు తీగల నుండి ఆహార పదార్థాలు, అజ్ఞాన జీవులైన పశుపక్ష్యాది క్రిమి కీటకాలు ఏర్పడిన తర్వాత, చివరగా బుద్ధి జీవులైన మానవులు ఉద్భవించినట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో బుద్ధి జీవులైన మానవులలో భారతీయులు మొదటివారని చెబుతారు. ఋషులు, కవులు మొదట ఆవిర్భవించిన ప్రదేశానికి భారతదేశమనే పేరు స్థిరపడి ఉండవచ్చు.

భా - తనదైన జ్ఞాన ప్రకాశంతో,

రతీయులు - రమించువారు (నిత్య సత్య శాశ్వతానందపరులు).

సృష్టి ప్రారంభం నుండి భారతీయులు నివసించే ప్రదేశమే భారతదేశం. వారే వాల్మీకి, వేదవ్యాసులు, వారి వారసులలో భారత జాతీయ ఉద్యమంలో పాల్గొన్న తెలుగు కవులుకూడా ఉన్నారు.

**ధర్మసంరక్షాణార్థమే జాతీయోద్యమం:**

సమాజంలోని ప్రజలకు వారి అవసరాలకంటే ఎక్కువ సౌకర్యాలు కలిగి ఉండడం వారసత్వ ధర్మంగా ఉంది. ఉదాహరణకు ఇప్పుడు ఈ వ్యాసం చదువుతున్నా లేదా వింటున్న వారందరూ, వారి వారి నిజ జీవితాన్నే, రక్షణ పోషణ సదుపయోగం రీత్యా స్వయంగా పరిశీలించుకుంటే ఈ సత్యం ప్రతివారికి తెలియబడుతుంది. భారత స్వాతంత్ర పోరాటానికి ముందున్న పరిస్థితులలో కూడా బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర అనే విభాగం వారి వారి కర్మలు, వృత్తులను బట్టి మాత్రమే విభజించబడినవి. బ్రాహ్మణులంటే బ్రహ్మను తెలిసి బోధించువారు (గురువులు). క్షత్రియులంటే పరిపాలకులు. వైశ్యులు అంటే వర్తకులు. శూద్రులంటే సేవకులు. ఎవరి వృత్తిని వారు ఆనందంగా నిర్వహించవచ్చు. ఆయా పరిస్థితుల ప్రభావం వలన ఆయా సమాజాలలోని సేవకులు వర్తకులుగా పరిపాలకులుగా బ్రాహ్మణులుగా పరివర్తన చెందినప్పటికీ, అందరిపట్ల అందరూ సమభావంతో వర్తించుట మావన ధర్మం (మమాత్మ సర్వభూతాత్మ). గురువులకు గురువుల నెలవైన భారతదేశానికి వర్తకులుగా వచ్చిన బ్రిటిష్ వారు (ఆంగ్లేయులు) వచ్చిన పని చూసుకొని పోకుండా, అంటే స్వధర్మం పాటించకుండా భారతదేశాన్ని వారి అధిపత్యంలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నించారు. అంటే పరధర్మాన్ని ఆశించారు. స్వధర్మాన్ని పాటించలేదు. ఇతరుల ధర్మాన్ని చక్కగా చేయటం కన్నా, లోపాలతో కూడి ఉన్నా సరే, తన సహజ ధర్మాన్ని నిర్వర్తించటమే అత్యుత్తమము. నిజానికి, స్వధర్మాన్ని నిర్వర్తించటంలో మరణించినా మంచిదే, కానీ ఇతర ధర్మాన్ని అనుసరించటం ప్రమాదకరమైనదని గీతాచార్యులు ద్వాపర యుగంలోనే హెచ్చరించారు కదా!

"శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్ స్వనుష్ఠితాత్।
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః॥" (3-35)

పరధర్మం పాటించిన వారికి పరాభావం తప్పదుకదా! కనుకనే భారదేశంలో పరధర్మం ఆశించిన బ్రిటిష్ వారు భారతీయ సనాతన ధర్మం ముందు ఎప్పటికైనా తలవంచక తప్పదని భావించిన మహాత్మాగాంధీ గారి పిలుపు నందుకుని, ఎంతో మంది కవులు కళాకారులు తోడైనారు. రామరావణ సంగ్రామంలో రాముడివలె, కురుక్షేత్ర సంగ్రామంలో

శ్రీకృష్ణుడివలెనే, భారత స్వాతంత్ర్య సమరంలో కూడా చివరికి ధర్మమే జయించింది. ఆయుధము పట్టను యుద్ధం చేయనని శ్రీకృష్ణ పరమాత్మ చెప్పినట్లే, భారత స్వాతంత్ర్య సమరంలో మహాత్మా గాంధీ అహింసను ఆయుధంగా ఎన్నుకున్నారు.

"అహింసా పరమో ధర్మః ధర్మహింసా తథైవచః". ధర్మ సంరక్షణకు ఎంత హింస ఐనా పరమధర్మమే. హింస స్వార్థానికి, అహింస పిరికితనానికి ప్రతీక కాకూడదు. యుద్ధలక్ష్యం ఓడించడమో చంపడమో కాదు, కాకూడదు. వెనుతిరగని శత్రువుకు చావే ధర్మం. ఇదంతా, మహాత్మాగాంధీ చెప్పినట్లు రెండో చెంప చూపమనికాదు. శస్త్ర చికిత్స ద్వారా అనివార్యమైన కార్యక్రమానికి సిద్ధం కావాలని సూచన.

**స్వాతంత్రోద్యమంలో గుబాళించిన తెలుగు కవిత్వం:**

సృష్టిలోని సర్వ కళలలో ఉత్తమమైనది కవిత్వమని పెద్దలు చెప్పారు. కవిత్వం యొక్క పరమ ప్రయోజనం ఆనందమని అలంకారికులు చెప్పారు. "హితేన సహితం సాహిత్యం" అన్న సూక్తినిబట్టి సర్వుల హితం కోరుకునేదే నిజమైన సాహిత్యమని తెలుస్తున్నది. సమాజంలోని సమస్యల పరిష్కారం కోసం ఆయా సందర్భాన్ని బట్టి సహజంగానే కవిత్వం చెప్పబడుతుంది. ఆ కవిత్వం చెప్పినవారికి కర్తృత్వం ఆపాదించి వారిని కవిగా ప్రకటిస్తుంటారు. ధర్మము క్షీణించి, ఆధర్మము ప్రబలిన సమయంలో ధర్మాత్ములను కాపాడటానికి, దుష్టులను నిర్మూలించటానికి, మరియు ధర్మ సూత్రములను తిరిగి స్థాపించటానికి నేను ఈ లోకంలో ప్రతి యుగమునందు అవతరిస్తానని జగద్గురు శ్రీకృష్ణ పరమాత్మ ప్రకటించారు.

"యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత ।
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్ ॥
పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ ।
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" ॥ (4-7, 8)

**స్వతంత్రోద్యమంలో తెలుగు కవిత:**

"భరత ఖండంబు చక్కని పాడియావు ।
హిందువులు లేగదూడలై యేడ్చుచుండ ।
తెల్లవారను గడుసరి గొల్లవారు ।
పితుకుతున్నారు మూతులు బిగియబట్టి ॥"

ఈ పద్య రచయితపై భిన్నా భిప్రాయాలున్నప్పటీకీ దీనికి మాతృక మాత్రం శ్రీమద్భగవద్గీతా సందేశమన్నది సుస్పష్టం. గీతా మహాత్మ్యములోని ఈ క్రింది శ్లోకం పరిశీలిద్దాం.

"సర్వోపనిషదో గావో। దోగ్ధా గోపాలనందనః ।
పార్థోవత్సః సుధీర్భోక్తా। దుగ్ధం గీతామృతం మహత్ ॥"

భారతీయ వేద వాఙ్మయము నందు దాగి ఉన్న విజ్ఞానమే సర్వోపనిషత్తుల సారాంశము. భరతఖండంబు చక్కని పాడియావు. భరతమాత ముద్దుబిడ్డ పార్థుని సోదరులైన భారతీయులే లేగ దూడలు. ఆ భగవంతుడే సాక్షాత్తు జగద్గురు శ్రీకృష్ణ పరమాత్మగా అవతరించి యావత్ప్రపంచ మానవాళికి అందించిన సందేశమే శ్రీమద్భగవద్గీతా సందేశం. ఆ సందేశంలో దుష్టశిక్షణ, శిష్ట రక్షణలతో పాటు ధర్మసంస్థాపన ప్రధానం. ఆ ధర్మాన్ని అతిక్రమించి భరతమాత ముద్దుబిడ్డల మూతిగట్టి భారతీయ సంపదను బ్రిటిష్ వారు దోచుకుంటున్నారనేది ప్రధాన సందేశంగా ఈ పద్యం వచించబడిందని తెలుస్తున్నది. "సత్యం వద - ధర్మం చర". సత్యమునే పలకాలి, ధర్మము ఆచరించవలెనని దీని అర్థం. ధర్మాన్ని అతిక్రమించి అధర్మంగా ప్రవర్తించిన ఆంగ్లేయులకు తగిన గుణపాఠం చెప్పాలని ఈ కవితలోని అంతరార్థం.

స్వాతంత్ర్యోద్యమంలో గరిమెళ్ళ సత్యనారాయణ సాహిత్యానికి విశిష్టమైన స్థానం ఉంది. గరిమెళ్ళ గేయాలు జాతీయ వీరరసంతో తొణికిసలాడుతూ పాఠక జనాన్ని ఉ ద్రూతలూగించాయి. ఆయన రాసిన "మాకొద్దీ తెల్ల దొరతనం" పాట ఆనాటి తెలుగు ప్రజలను జాగృతం చేసి స్వాతంత్ర్య ఉద్యమంలోకి ఉరికే తెగువను కలుగజేసింది. దేశభక్తి కవితలు వ్రాసి జైలుశిక్ష అనుభవించిన వారిలో ప్రథముడు గరిమెళ్ళ సత్యనారాయణ. నిజాయితీకి, నిర్భీతికి మారుపేరు గరిమెళ్ళ. మాకొద్దీ తెల్ల దొరతనం పాట నాడు ప్రతి తెలుగు వారి నోటా మార్మోగేది. ఆయనంత ప్రసిద్ధినొందిన జాతీయకవి ఆ రోజుల్లో మరొకరులేరు. తెలుగునాట జాతీయ కవిత్వానికి ఒరవడి పెట్టిన ఘనత ఆయనదే. ఆయన తనదైన శైలిలో ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. గరిమెళ్ళ కేవలం రచయిత మాత్రమే కాదు. కంచుకంఠం కలిగిన గాయకుడు కూడా. నాటి గరిమెళ్ళ పాట వింటే తెలుగు వారెవరికైనాసరే ఉత్సాహం ఉప్పొంగుతుంది. నాడు "మాకొద్దీ తెల్లదొరతనం" అనే గరిమెళ్ళ పాట విన్న ఒక బ్రిటీష్ కలెక్టర్ అభిప్రాయం ఇలా ఉంది. "నాకు తెలుగు భాష రాకపోయినప్పటికీ ఈ పాటలోని మహత్తరశక్తి సామాన్య ప్రజలను సైతం ఎంత చైతన్యం కలిగిస్తుందో నేను ఊహించగలను" అన్నారట. అంటే తెలుగు భాష అర్థంకాని వారిని కూడా ప్రభావితం చేయగలిగిన శక్తి గరిమెళ్ళ సాహిత్యానికి ఉంది. ఈ పాట రాసినందుకే గరిమెళ్ళ గారికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధించారంటే బ్రిటిష్ వారి హృదయాలలో తెలుగు కవిత్వం ఎంత భయం పుట్టించిందో మనకు అర్థమవుతున్నది. స్వాతంత్ర్యం సిద్ధించిన 75 వసంతాల వజ్రోత్సవ సందర్భంగా

గరిమెళ్ళ సత్యనారాయణ గారికి జేజేలు పలుకుదాం.

చివరగా : "యతో ధర్మః తతో జయః" (ధర్మము ఎక్కడుంటే విజయం అక్కడ ఉంటుంది) ఈ సూత్రం ప్రకారమే రామరావణ యుద్ధంలోనూ, కురుక్షేత్ర సంగ్రామములోనూ ధర్మము జయించింది. ఇటీవలి భారత స్వాతంత్ర్య సమరంలోనూ అహింసాయుధమే పరమ ధర్మమై స్వాతంత్ర్యం సిద్ధించింది. స్వతంత్ర భారతావనికి 75 వసంతాలు పూర్తయినప్పటికీ స్వతంత్ర భారతీయులమనుకుంటున్న చాలామంది స్వధర్మాన్ని పాటించక పరతత్రంలో జీవిస్తున్నాము. మానవులంతా తనకున్న సౌకర్యాలు తన అవసరానికి మించి ఉన్నవని గుర్తించి, అవినీతి, అక్రమాలను విడిచి ప్రతి ఒక్కరూ కర్తవ్య నిష్ఠులై, మానవత్వంతో ప్రవర్తించిననాడే నిజమైన స్వతంత్ర భారతావని. దేశమంటే మట్టి కాదు కదా!, మనుషులు కదా! మనుసులు పవిత్రమై మానవత్వం పరిమళించినప్పుడే కదా! మనషులు అనే మాట సార్థకమౌతుంది. మనమంతా ఎవరినీ నొప్పించక, ఎవరి వల్లా నొప్పించబడని రోజు నిజమైన స్వాతంత్రమే కదా!

* * *